# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 123 గుంటూరు, మంగళవారం 13- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# సరిహద్దుల్లో పాక్ డ్రోన్ల కలకలం

-జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాల హై అలర్ట్
-సాంబా, రాజౌరీ, పూంచ్ జిల్లాల్లోని ఐదు ప్రాంతాల్లో డ్రోన్ల కదలికలు గుర్తింపు
-రాజౌరీలోని నౌషెరా సెక్టార్‌లో డ్రోన్‌పై మెషిన్ గన్లతో కాల్పులు జరిపిన సైన్యం
-ఆయుధాలు, మాదకద్రవ్యాల కోసం సరిహద్దు వెంబడి గాలింపు చర్యలు ముమ్మరం



**జమ్మూకశ్మీర్, జనవరి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జమ్మూ కశ్మీర్ అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ వెంబడి ఆదివారం సాయంత్రం పాకిస్థాన్ డ్రోన్లు కలకలం రేపాయి. సాంబా, రాజౌరీ, పూంచ్ జిల్లాల్లోని సుమారు ఐదు ప్రాంతాల్లో ఈ డ్రోన్ల కదలికలను గుర్తించిన భద్రతా దళాలు రాష్ట్రవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించాయి. భారత భూభాగంలోకి ప్రవేశించిన ఈ డ్రోన్లు సున్నితమైన ప్రాంతాల్లో కొద్దిసేపు తచ్చాడి, తిరిగి పాక్ వైపు వెళ్లిపోయాయి. రాజౌరీ జిల్లా నౌషెరా సెక్టార్‌లోని గనియా-కల్సియన్ గ్రామం వద్ద డ్రోన్ కదలికలను గమనించిన ఆర్మీ దళాలు వెంటనే అప్రమత్తమై మెషీన్ గన్లతో కాల్పులు జరిపాయి. అదే సమయంలో తర్యత్ ప్రాంతంలోని ఖబ్బర్ గ్రామం వద్ద కూడా వెలుగులు జిమ్మే డ్రోన్ వంటి వస్తువు కనిపించి మాయమైంది. సాంబా జిల్లా రామ్‌గఢ్ సెక్టార్, పూంచ్ జిల్లా మాన్‌కోట్ సెక్టార్‌లలో కూడా ఇదే తరహా డ్రోన్ల సంచారాన్ని

2లో

# నారావారిపల్లికి

## చేరుకున్న సీఎం చంద్రబాబు




**చిత్తూరు, జనవరి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఆయన స్వగ్రామం నారావారిపల్లికి చేరుకున్నారు. రాజధాని అమరావతి నుంచి హెలికాప్టర్‌లో ఆయన స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు జిల్లా ఉన్నతాధికారులతోపాటు స్థానిక నేతలు, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. ఇక ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ఈ రోజు ఉదయమే సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ఈ గ్రామానికి చేరుకున్నారు.అలాగే నందమూరి బాలకృష్ణ ఫ్యామిలీ సైతం ఇప్పటికే నారావారిపల్లికి విచ్చేసింది. నందమూరి రామకృష్ణ, బాలకృష్ణ చిన్న అల్లుడు, విశాఖ ఎంపీ ఎం.భరత్ సైతం నారావారిపల్లికు చేరుకున్నారు. నారా, నందమూరి ఫ్యామిలీలు చేరుకోవడంతో.. సీఎం స్వగ్రామానికి కొత్త శోభ వచ్చింది. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆయన స్వగ్రామంతోపాటు పరిసర గ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతి ఏటా సంక్రాంతి పండగను నారా, నందమూరి ఫ్యామిలీలు ఈ నారావారిపల్లిలో జరుపుకోవడం అనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. ఈ పండగ సందర్భంగా గ్రామ దేవత నాగాలమ్మను ఈ ఇరు కుటుంబాలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అలాగే తల్లిదండ్రుల సమాధులను సైతం చంద్రబాబు సందర్శించుకొని వారికి ఘన నివాళులు అర్పిస్తుంటారు.



# వెనెజువెలా

## తాత్కాలిక అధ్యక్షుడిని నేనే!

**న్యూయార్క్, జనవరి 12:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. తనను తాను వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రకటించుకున్నారు. తన సొంత సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్ ఖాతాలో ఓ స్క్రీన్‌షాట్‌ను పోస్ట్ చేశారు. అది వికీపీడియా పేజీని పోలినట్లు రూపొందించిన ఫొటో. అందులో ట్రంప్ ఫొటో కింద ఈ ఏడాది జనవరి నుంచి వెనెజువెలాకు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నట్లు ఉంది. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను కట్టడి చేసే పేరుతో అమెరికా ఇటీవల వెనెజువెలాపై మెరుపుదాడికి చేసిన సంగతి తెలిసిందే. అమెరికా బలగాలు వెనెజువెలా రాజధాని కారకా?అబశ్రీశ్రీసపై విరుచుకుపడి.. ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను నిర్బంధించి న్యూయార్క్‌కు తరలించాయి. ట్రంప్ ప్రభుత్వం మదురోపై నార్కో-టెర్రరిజం కుట్ర అభియోగాలు మోపింది. మరోవైపు వెనెజువెలా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను తాత్కాలిక అధ్యక్షురాలిగా ఆ దేశ సుప్రీంకోర్టు నియమించగా ఆమె బాధ్యతలు చేపట్టారు. వెనెజువెలా చమురు నిల్వలపై కన్నేసిన ట్రంప్... తమ మాట వినకపోతే మదురో కంటే ఘోరమైన గతి పడుతుందని ఆమెను హెచ్చరించారు కూడా. ఈ నేపథ్యంలో తానే వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడినని ట్రంప్ ప్రకటించుకోవడం చర్చనీయాంశమైంది.

# పండగ వేళ మందుబాబులకు షాక్..

**అమరావతి, జనవరి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**కొత్త ఏడాది ప్రారంభమైన కొన్ని రోజులకే.. అది కూడా సంక్రాంతి పండగకు కొన్ని గంటల ముందు మందుబాబులకు ఏపీ ఎక్సైజ్ శాఖ గట్టి షాక్ ఇచ్చింది. కొన్ని రకాల మద్యం బాటిల్స్‌పై రూ.10ల ధర పెంచింది.



అన్ని సైజుల బాటిళ్లపై రూ.10 పెంచింది. అయితే కొన్ని బాటిళ్లను మాత్రం అందులో నుంచి మినహాయించింది. ఈ మేరకు ఏపీ ఎక్సైజ్ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.99 (180 ఎం. ఎల్) ఇండియన్ మేడ్ ఫారన్ లిక్కర్ , బీర్, వైన్, ఆర్‌టీడీలకు ఈ పెంపు వర్తించదని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

అలాగే బార్లపై విధిస్తున్న అదనపు ఏఆర్‌ఈటీ తొలగింపును అంగీకరిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. బార్లు- షాపుల మధ్య ధరల సమానత్వమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రిటైలర్ మార్జిన్ సుమారు 1శాతం పెంచుతున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో వివరించింది. ఇక ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్, బీర్, వైన్ షాప్‌లకు మార్జిన్‌ను పెంచింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు.

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ విష ప్రచారం చేస్తోందని ఆరోపణ



వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి భక్తుల మనోభావాలపై దండయాత్ర చేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా అబద్ధాలతో విష ప్రచారం సాగిస్తున్నారని రాష్ట్ర సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజల సంతృప్తే లక్ష్యంగా పనిచేస్తుంటే, వైసీపీ మాత్రం విధ్వంసక ధోరణి వీడటం లేదన్నారు. అబద్ధాలను ప్రచారం చేయడంలో గతంలో 'గోబెల్స్ పేరు వినేవాళ్లమని, ఇప్పుడు జగన్ బృందం తీరు చూస్తుంటే దాన్ని 'జగన్ బెల్స్ ప్రచారం అని పిలవాల్సి వస్తోందని ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి, జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం పెంచడానికి నిరంతరం శ్రమిస్తున్నారని పార్థసారథి తెలిపారు. అయితే, అధికారం కోల్పోయిన వైసీపీ నేతలు అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై పోరాడాల్సింది పోయి, ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. వారి తీరు చూస్తుంటే "వంద ఎలుకలు తిన్న పిల్లి కాశీ యాత్రకు వెళ్లినట్లు"ఉందని, రాష్ట్ర ఆదాయానికి కీలకమైన ఆధ్యాత్మిక పర్యాటకాన్ని దెబ్బతీయడానికి కంకణం కట్టుకున్నారని మండిపడ్డారు.తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు వైసీపీ పెద్ద కుట్ర పన్నిందని పార్థసారథి ఆరోపించారు. ఇటీవల తిరుమలలో మద్యం సీసాలు దొరికాయని చేసిన ప్రచారం వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని అన్నారు. తిరుపతిలో ఖాళీ మద్యం సీసాలను కొనుగోలు చేసి, వాటిని కొండపైకి తీసుకెళ్లి పెట్టి అపవిత్రం జరిగిందని నమ్మించే ప్రయత్నం చేశారు. చంద్రబాబు గారు ఏర్పాటు చేసిన వేల సీసీ కెమెరాల వల్ల ఈ కుట్ర బయటపడింది. ఈ దుశ్చర్యకు

2లో

# అద్భుతంగా జరిగిన పీఠికాపుర సంక్రాంతి మహోత్సవం

## సంతోషాన్ని వ్యక్తం చేసిన పవన్ కల్యాణ్



**జనవరి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**సంక్రాంతి పండుగ సందర్భంగా పిఠాపురంలో మూడు రోజుల పాటు జరిగిన పీఠికాపుర సంక్రాంతి మహోత్సవం అద్భుతంగా సాగిందని, ఈ కార్యక్రమం విజయవంతమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ వేడుకలకు పూర్తి సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.మొదటి రోజు సాంప్రదాయ కళలతో సందడి చేశారు. సత్యసాయి జిల్లా ఉరుముల కళారూపంతో ఎస్. వరప్రసాద్, కర్నూలు నుంచి గురవయ్యల కళాకారుడు జె. మల్లికార్జున, లంబాడీ నృత్యంతో జి. సునీత, కృష్ణా జిల్లా డప్పు కళాకారుడు వి. రాజీవ్ బాబు, శ్రీకాకుళం తప్పెటగుళ్ల

2లో

# వివేకానందుడి జీవితం, బోధనల నుంచి స్ఫూర్తితో ఈ వేదికను ప్రారంభించినట్లు వెల్లడి

**జనవరి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**నేను ముఖ్యమంత్రిగా ఉన్నా, ప్రధానమంత్రిగా ఉన్నా దేశ యువతపై తనకు ఎప్పుడూ మంచి విశ్వాసం ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన జెన్-జెడ్ తరం సృజనాత్మకతతో నిండి ఉందని ఆయన ప్రశంసించారు. 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వివేకానందుడి జీవితం, బోధనల నుంచి స్ఫూర్తి పొంది 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ వేదికను స్థాపించినట్లు తెలిపారు.వినూత్న ఆలోచనలు, లక్ష్యాలు,

2లో



# సరిహద్దులో పాక్ డ్రోన్ల కలకలం

అధికారులు ధ్రువీకరించారు. ఈ డ్రోన్ల ద్వారా ఆయుధాలు లేదా మాదకద్రవ్యాలను భారత భూభాగంలోకి జారవిడిచారా అన్న అనుమానంతో ఆర్మీ, పోలీసులు సంయుక్తంగా భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. రెండు రోజుల క్రితమే సాంబా జిల్లా పాలూరా గ్రామం వద్ద డ్రోన్ ద్వారా పంపిన ఆయుధాలను (రెండు పిస్టల్స్, గ్రెనేడ్, బుల్లెట్లు) స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో తాజా కదలికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రిపబ్లిక్ డే సమీపిస్తున్న తరుణంలో సరిహద్దుల్లో నిఘాను మరింత కట్టుదిట్టం చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ విష ప్రచారం చేస్తోందని ఆరోపణ

పాల్పడిన వారు పోలీసులకు చిక్కారు. వారు సాక్షి పత్రిక విలేకరులో లేదా భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులో అని తిరుపతిలో చర్చ జరుగుతోంది" అని ఆయన వివరించారు. గతంలో వెంకటేశ్వర స్వామిని 'నల్లరాయి' అని కించపరిచిన భూమన, ఇప్పుడు ఒంటినిండా నామాలు పెట్టుకుని హిందువునని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం కోసం వాడిన నెయ్యిలో కనీసం 20 శాతం స్వచ్ఛత కూడా లేదని, పామాయిల్, జంతువుల కొవ్వు కలిసిందన్న ఆరోపణలపై విచారణ జరుగుతోందని మంత్రి వెల్లడించారు. కేవలం ముడుపుల కోసమే నాణ్యత లేని సంస్థల నుంచి నెయ్యి కొన్నారని ఆరోపించారు. దేవుడిపై నమ్మకం లేని భూమనకు ఛైర్మన్ పదవి ఇచ్చి, తిరుమల నిధులను భక్తుల సౌకర్యాలకు కాకుండా తిరుపతిలో రాజకీయ లబ్ధి కోసం ఖర్చు చేశారని దుయ్యబట్టారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సాక్షులు అనుమానాస్పదంగా మరణించినట్లే, వైసీపీ హయాంలో జరిగిన పరకామణి దొంగతనం కేసులో సాక్షిగా ఉన్న అధికారి కూడా రైలు కింద పడి చనిపోవడం వెనుక ఉన్న మిస్టరీ ఏమిటని ప్రశ్నించారు. గోవిందరాజస్వామి ఆలయంలో బంగారు తాపడం కోసం వాడాల్సిన కిలోల కొద్దీ బంగారాన్ని సైతం దోచేశారని ఆరోపించారు. గత ఐదేళ్ల తమ దోపిడీని కప్పిపుచ్చుకోవడానికే వైసీపీ ఇలాంటి తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని, ప్రజలు వాస్తవాలను గమనించాలని కోరారు. "మీరు అభివృద్ధికి సహకరించకపోయినా ఫర్వాలేదు, కనీసం నోరు మూసుకుని ఉండి రాష్ట్రంపై విషం చిమ్మకండి" అని వైసీపీ నేతలకు ఆయన హితవు పలికారు.

## అద్భుతంగా జరిగిన పీఠికాపుర సంక్రాంతి మహోత్సవం సంతోషాన్ని వ్యక్తం చేసిన పవన్ కల్యాణ్

కళాకారుడు కె. మల్లేశ్వర రావు, విజయనగరం పులి వేషధారి కె. అప్పారావు, అల్లూరి సీతారామరాజు థింసా నృత్య కళాకారుడు పొద్దు అర్జున్, కోలాటం అంజలి, కోనసీమ గరగల కళాకారుడు రాజ్‌కుమార్, హరిదాసులు-గంగిరెద్దు కళాకారుడు సతీశ్ ఇలా ప్రతి కళాకారుడూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. రెండవ రోజు ప్రార్థనా గీతాలతో శుభారంభం అయింది. విజయ శంకర్ నాయకత్వంలోని ప్రభుత్వ సంగీత-నృత్య పాఠశాల బృందం, కూచిపూడి రామాయణం వీ.ఎస్. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు భిన్నత్వంలో ఏకత్వం చాటారు. యోగా డ్యాన్స్‌తో శ్యామ్ బాబు బృందం ఆరోగ్యం-ఆధ్యాత్మికత సమన్వయాన్ని చూపించారు. మూడవ రోజు వినాయక తత్వంతో మంజీర కూచిపూడి బృందం, నటరాజ నృత్యం పి. సత్యనారాయణ, రేలారే రేలా జానకీరావు ఆర్కెస్ట్రా ఇలా ప్రతి రోజూ సాంస్కృతిక వైభవం ప్రదర్శనతో సంబరాలు జోరుగా సాగాయి. పట్టణ వీధుల్లో, గొల్లప్రోలు, యూ.కొత్తపల్లి మండలాల్లో తిరిగే కళారూపాలు, స్టాళ్లలో తోలుబొమ్మలు, మగ్గాలు, ఏటికొప్పాక లక్క బొమ్మలు, బొబ్బిలి వీణల తయారీ ఇవన్నీ ప్రత్యేక ఆకర్షణలు. వీణలను స్టాల్ వద్దే తయారు చేసిన తీరు ఆకట్టుకుంది. పండగ సంబరాల కోసం వచ్చిన సినిమా నటులు హైపర్ ఆది, ఆర్.కె. సాగర్, నవీన్ పొలిశెట్టి, దర్శకుడు హరీశ్ శంకర్, జబర్దస్త్ నటులు నెల్లూరు నాగరాజు, శ్రీనివాసులు నాయుడు, అభిరాం తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు" అని పవన్ పేర్కొన్నారు.

## వివేకానందుడి జీవితం, బోధనల నుంచి స్ఫూర్తితో ఈ వేదికను ప్రారంభించినట్లు వెల్లడి

ఉత్సాహంతో దేశ నిర్మాణంలో జెన్-జెడ్ ముందు వరుసలో ఉందని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో యువత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువచ్చిందని చెప్పారు. ఈ క్రమంలోనే దేశంలో స్టార్టప్ విప్లవం ఊపందుకుందని అన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రారంభించిన సంస్కరణల పరంపర ఇప్పుడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా మారిందని, వీటికి కేంద్ర బిందువు యువతే అని ఆయన స్పష్టం చేశారు. దేశ యువతకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' వేదికను రూపొందించారు. ఈ నెల 9 నుంచి 12 వరకు నిర్వహించిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమాల్లో దేశవ్యాప్తంగా 50 లక్షల మందికి పైగా యువత పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ఆర్యవైశ్య మహిళ విభాగం మరియు సంతూర్, వాసవి క్లబ్, వనిత క్లబ్, లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని పోటీలలో గెలుపొందిన లక్ష్మీ తిరుపతమ్మ, లక్ష్మీ భవాని, కోటేశ్వరమ్మ, అమర మీనాలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు, ఆర్గనైజింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## "శ్రద్ద "పుట్టినరోజు సందర్బంగా అన్నదానం



**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 11** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం నల్లమిల్లి ప్రసాద్ రెడ్డి లత దంపతుల కుమార్తె "శ్రద్ద "పుట్టినరోజు సందర్భంగా బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపి వారి ఆకలి తీర్చారు.
ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని "శ్రద్ద "ను ఆశీర్వదించారు. ప్రతీ సంవత్సరం శ్రద్ద పుట్టినరోజు న కె అర్ కె ట్రస్ట్ లో నిరుపేదలకు అన్నదానం కుటుంబ సభ్యులు చేస్తూఉంటారని ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలిపారు. తమ కుమార్తె పుట్టినరోజు న అందరూ ఆనందం గా ఉండాలనే ఉద్దేశ్యం తో ఈ అన్నదానం జరుపుతున్న ప్రసాద్ లత లకు కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.
కె అర్ కె ట్రస్ట్ ద్వారా జరిగే అన్నదానం ద్వారా ఎంతోమంది నిరుపేద వృద్ధులు ఆకలి తీర్చుకొంటూ ఉన్నారని దానికి సాయంగా నిలవవడం బాధ్యతగా భావించి మేము కూడా అన్నదాన కార్యక్రమం లో పాల్గొంటున్నామని ఈ సందర్బంగా ప్రసాద్ లత లు తెలిపారు.


## నాన్నంటే నడిచే దేవాలయం.



**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 12.** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక గ్రామస్తులు స్వర్గీయ కొవ్వూరి వెంకట రెడ్డి అలియాస్ శ్రీను జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు. తమ జన్మకు కారణం ఐన తండ్రి ఋణం తీర్చుకోలేనిదని, అయన బౌతికంగా మా మధ్య లేకపోయినా తమతో ఎప్పుడూ వున్నట్లే ఉంటుందని, అయన ఆశీస్సులు ఎప్పుడూ మాకు ఉంటాయని కుటుంబ సభ్యులు అన్నారు. తండ్రిపై ప్రేమ అభిమానం తో వీరు జరుపుతున్న అన్నదానం ఎందరో ఆకలి తీరుస్తుందిఅని ఈ సందర్బంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా స్వర్గీయ వెంకట రెడ్డి ఆత్మ కు శాంతి కలగాలని కోరుతూ వారి భార్య వెంకట లక్ష్మి, కుమారుడు సురేంద్ర రెడ్డి కోడలు సునీత, కుమార్తె సబ్బెళ్ల సునీత అల్లుడు శ్రీనివాసరెడ్డి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.
జీవించి ఉన్న తల్లి తండ్రులను సైతం ఆశ్రమంలలో చేర్పిస్తున్న ప్రస్తుత రోజులలో చనిపోయిన తండ్రి పేరుతో సేవా కార్యక్రమం లు నిర్వహించడం గొప్ప విషయం అని ఈ సందర్బంగా కుటుంబ సభ్యులను ట్రస్ట్ కార్యవర్గం అభినందించారు. అన్నదానంలో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని స్వర్గీయ వెంకట రెడ్డి ఆత్మశాంతి కోసం ప్రార్థన చేశారు.

## ఇచ్చిన వాగ్దానం ప్రకారం కొమ్మాలపాటికి పదవి ప్రకటిస్తారా


**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ కు ఎమ్మెల్సీ ఇచ్చేంతవరకు ఆల్టర్నేటివ్గా తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాష్ట్రస్థాయి పదవిని ఏదో ఒకటి ఇవ్వాలని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అలానే పెదకూరపాడు నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు అంటున్నాయి. చంద్రబాబు గత ఎన్నికల ప్రచారంలో పెదకూరపాడు నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లు సాక్షిగా ఎమ్మెల్సీ ఇస్తానని ప్రకటించారు. ఎమ్మెల్సీ ఇచ్చేదాకా ఏదో ఒక రాష్ట్రస్థాయి లేదా జిల్లా స్థాయి ఆల్టర్నేటివ్ గా పెద్ద పదవి ఇవ్వాలని కొమ్మాలపాటి అభిమానులు పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు శ్రేణులు అంటున్నాయి ధర్మదాత కొమ్మలపాటి కి, ఏ పదవి ప్రకటించక పోవడంపై కార్యకర్తలు నాయకులు అయోమయంలో ఉన్నారు. కార్యకర్తలను ప్రేమగా చూసే నాయకుడు లేకపోవడంతో పల్నాడు జిల్లాలో గందరగోళం నెలకొంది. కార్యకర్తలు ఎక్కడికి వెళ్లాలో అర్థం కాని పరిస్థితి తయారయింది. కోమ్మాలపాటి ఉంటే అవసరానికి నాలుగు రూపాయలు అయిన ఇస్తాడు ఇప్పుడు ఎవరు పట్టించుకోని పరిస్థితులు కార్యకర్తలకు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. త్వరగా చంద్రబాబు తెలుగుదేశం పార్టీ అధిష్టానం కోమ్మలపాటికి మంచి రాష్ట్రస్థాయి పదవి ప్రకటించి ఆయన సేవలు పార్టీకి ప్రజలకు అవసరమయ్యేటట్లు చూడాలని ప్రజల సైతం అంటున్నారు
.





ఈరోజు సత్తెనపల్లి పట్టణంలో 22వ వార్డ్ నందు దాసరి గోపయ్య గారికి సంబందించిన పూరిగుడిసె అర్ధరాత్రి 1గంట ప్రాంతంలో విద్యుత్ ఘాతానికి గురై పూర్తిగా కాలిపోవటం జరిగింది.
సంఘటన జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే చసత్తెనపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గారి ఆదేశాలతో, నరసరావుపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు, ఫౌండేషన్ చఛైర్మన్ చదరువూరి నాగేశ్వరావు గారు వారికి తక్షిణ ఆర్థికసాయం మరియు నిత్యావసర సరుకులు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమినేతలు, కార్యకర్తలు పాల్గొనటం జరిగింది..

## రెంటపాళ్ళ లో వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ





రెంటపాళ్ళ గ్రామ ప్రజలకు వెంకటేశ్వర స్వామి అనుగ్రహ ప్రాప్తిరస్తు
ప్రతిష్ట అప్పుడు వెంకటేశ్వర స్వామి వారి యొక్క విగ్రహం పెడదాము అన్నప్పుడు అందరూ పెడదామని చెప్పి అనడం జరిగినది
మన గ్రామ సహాయంతో విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది ఇంతలో ధనుర్మాసం వచ్చింది మనం రోజు ఒక అలంకరణ చేసుకుంటూ ఉన్నాము ఈరోజు నవనీత అలంకారంలో ఉ న్నటువంటి ఆ వెంకటేశ్వర స్వామి వారిని చూచి. నాజన్మ ధన్యమైనది
ఈ సేవ చేసే భాగ్యాన్ని నాకు కలిగించినందుకు గ్రామస్తులందరికీ ధన్యవాదములు అలానే ఈరోజు వెన్నపూసలంకరణలో ఉన్నటువంటి ఆ కృష్ణ పరమాత్మ స్వరూపం వెంకటేశ్వర స్వామి వారిని చూచి ఈరోజు కొంతమంది భక్తులు ఆనంద భాష్పాల కు మాటలు చాలవు. మీ జన్మ కూడా ధన్యమైంది అని అనుకుంటున్నాను ఈరోజు స్వామివారిని చూచిన భక్తులు తన్మయత్వం చెందారు. దేవాలయం మొత్తం గోవింద నామస్మరణతో మారు మ్రోగింది
అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి గ్రామస్తులకు ధన్యవాదాలు

ఇట్లు
మీ శివ గారు (గ్రామ పురోహితులు )





ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్:. డా! జయ ప్రకాష్ గంజికుంట వీరి ఆధ్వర్యంలో. పి. డి. పి. యు. పి. యఫ్. పల్నాడు జిల్లా వైస్ ప్రెసిడెంట్. రెవ. అమర్తపూడి యెహోషువ అండ్ పల్నాడు జిల్లా గౌరవ అడ్వైజర్. రెవ. వర్ల రాంబాబు వీరి అధ్యక్షతలో వినుకొండ నియోజకవర్గం కమిటీ లీడర్లు దైవ సేవకుల సదస్సులో. 2026 జనవరి నూతన సంవత్సరంలో నూతన వస్త్రములు. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఏ.పి స్టేట్ ఆనర్ బుల్ చీప్ అడ్వైజర్. రెవ. ఫాదర్ ఇన్నయ్య బెల్లంకొండ గారు.( గుంటూరు )ఢ ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఏ.పీ. స్టేట్ జనరల్ సెక్రెటరీ. రెవ. జి. ప్రకాష్ గారు (అమరావతి)ఢ. కమిటీ ద్వారా. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్ :జి.జయ ప్రకాష్. గారు. ( పిడుగురాళ్ల ) వినుకొండ నియోజకవర్గం లీడర్లకు నూతన వస్త్రములు అందజేశారు. దేవునికి మహిమ కలుగును గాక ఆమెన్.

# గురుకులాల అభివృద్ధి విధులు కేటాయించడం అభినందనీయం.

### దళిత సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు అమర్నాథ్



**సత్తెనపల్లి, :**బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకులాల అభివృద్ధికి రూ.400 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం అభినందనీయమని దళిత సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు. నిధుల లేమితో గురుకులాలు ఇబ్బంది పడుతున్న తరుణంలో ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి, అదనపు గదుల నిర్మాణానికి, మంచినీటి, ఇతర వనరుల,వసతుల కల్పనకు ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయులు గురుకులాల పై ప్రత్యేక శ్రద్ధతో ఆయన పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. నిధులను కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు.. అమర్నాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

# దుర్గి మండలం పలు గ్రామలలో పల్లె పండగ కార్యక్రమం





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.**పల్నాడు జిల్లా,దుర్గి మండలం ధర్మవరం గ్రామంలో పల్లె పండగ 2.0లో కార్యక్రమంలో భాగంగా మినీ గోకులాలు ప్రారంభించిన న ఎంపీడీఓ సుగుణ
మండలంలో దుర్గి లో 1,
ఆత్మకూరు లో 1,
అడిగోప్పల లో 3,
పోలేపల్లిలో 1,
ముటుకూరు లో 1
ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య, జానకిరామయ్య, ముటుకూరు గ్రామ సర్పంచ్ దొండపాటి చెన్నయ్య,జనసేన మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాసరావు,లింగా సాంబయ్య,ఏచూరి సీతారామయ్య, స్వరమ్మ,జిల్లెళ్ళమూడి రాములయ్య,మాచర్ల ఇశ్రాయేలు,కుక్కమూడి ప్రసాద్,సత్యనారాయణ,గ్రామ పెద్దలులు,కూటమి నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# మెదరమెట్ల ఆర్టీసీ బస్టాండ్ ఆకస్మిక తనిఖీ



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మేదరమెట్ల బస్టాండ్ ను సోమవారం డిపో మేనేజర్ బెల్లం రామ్మోహన్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతికి ఐదు స్పెషల్ సర్వీస్ బస్సులు అదనంగా నడుస్తున్నాయన్నారు. ప్రయాణికులు ప్రైవేట్ బస్సుల్లో అధికంగా డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన ప్రయాణాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్య మార్గానికి చేర్చడమే తమ లక్ష్యమని అన్నారు. ఆర్టీసీలో ఎలాంటి అదనపు చార్జీలు ఉండవని ప్రయాణికులంతా గమనించాలని రామ్మోహన్ రావు కోరారు.

# కర్లపూడిలో ల్యాండ్ పూలింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే, మంత్రి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం కర్లపూడిలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ ప్రారంభించిన మంత్రి నారాయణ స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తో కలిసి రైతుల నుంచి అంగీకార పత్రాలు స్వీకరించిన మంత్రి
కర్లపూడి – లేమల్లె గ్రామంలో 2654 ఎకరాలకు ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ జారీ చేసిన కాంపిటెంట్ అథారిటీ
ల్యాండ్ పూలింగ్ కొరకు కర్లపూడి వచ్చిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రవీణ్ కు ఘన స్వాగతం పలికిన రైతులు
తమ గ్రామాన్ని ల్యాండ్ పూలింగ్ కు ఎంపిక చేసినందుకు సీఎం చంద్రబాబు,మంత్రి నారాయణ కు ధన్యవాదాలు తెలిపిన రైతులులి
ఇప్పటివరకూ మొత్తం 7 గ్రామాలకు గాను 4 గ్రామాల్లో ప్రారంభమైన ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ
పూలింగ్ ప్రక్రియ ప్రారంభమైన వెంటనే 65 మంది 354 ఎకరాలకు అంగీకార పత్రాలు అందించిన రైతులు రైతులు అడిగిన వెంటనే కర్లపూడి ప్రధాన రహదారి నిర్మించేందుకు హామీ ఇచ్చిన మంత్రి
నారాయణ,మంత్రి కామెంట్స్
గతంలో ఎన్నికలకు ఏడాది ముందే అమరావతి నిర్మాణ పనులు ప్రారంభించాంలి
ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం రాజధానిపై మూడుముక్కలాట తో రైతులను ఇబ్బంది పెట్టింది
ప్రస్తుతం 55 వేల కోట్ల మేర పనులు వేగంగా జరుగుతున్నాయిఅమరావతిలో ఎకనమిక్ యాక్టివిటీ పెరిగితే భూమి విలువ పెరుగుతుందని సీఎం చెప్పారులి
ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్,రైల్వే ట్రాక్ కొరకు భూసేకరణకు వెళ్తే రైతులు నష్టపోతారని ల్యాండ్ పూలింగ్ కి వెళ్ళాంలి
.మొదటి రోజే ఎండ్రాయిలో 300 ఎకరాలు,పెదమద్దూరు లో 400 ఎకరాలు ఇచ్చారు
కర్లపూడి లో 1800 ఎకరాలకుగాను గంటలోనే 354 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు
రైతులు అడిగినట్లు 3 ఏళ్లలో ఖచ్చితంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

# ఇండియాకు వచ్చిన భాను ప్రకాష్ విద్యార్థులకు టెస్టర్ పేపర్లు అందజేత





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** మాగులూరి ఫౌండేషన్ అధినేత, ఎన్నారై టిడిపి సమన్వయకర్త, మాగులూరి భాను ప్రకాష్ ఇండియాకు వచ్చారు. ఆయనది పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం హుస్సే నగర్ గ్రామం. సోమవారం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెదకూరపాడు మండలం అబ్బరాజుపాలెం గ్రామంలో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాను చేతుల మీదుగా పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లు అందజేశారు. ఈ సందర్భంగా బాను మాట్లాడుతూ కష్టపడి చదువుకొని విద్యార్థులు మంచి మార్కులతో పాసై తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, చదివిన స్కూలుకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు కుంచనపల్లి కిరణ్ ,కొండవీటి ప్రసాద్ , ఏపూరి సుబ్బారావు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మెదరమెట్ల, కొరిశపాడు, పంగులూరు పోలీస్ స్టేషన్ లను సోమవారం ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మల్లికార్జున రావు, ఎస్సైలు మహమ్మద్ రఫీ, సురేష్ బాబు, వినోద్ బాబు లు ఎస్పీ కు గౌరవ వందనం చేసి పుష్పగుచ్చం అందజేశారు. స్టేషన్ ఆవరణమునందు ఎస్పి హర్షవర్ధన్ రాజు మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిసర ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. స్టేషన్ నందు ఆ యొక్క కేసులకు సంబంధించి పురగతి గురించి సీఐ మల్లికార్జున రావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మీడియాతో మాట్లాడుతూ అద్దంకి ప్రకాశం లోకి విలీనం అయిన తర్వాత మొదటిగా పోలీస్ స్టేషన్లను సందర్శించడం జరిగిందని అన్నారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ వృత్తి పట్ల అంకితభావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఎవరైనా గ్రామాలలో పేకాట, కోడిపందాలు వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సెలవులు నేపథ్యంలో జాతీయ రహదారిపై ప్రయాణించే వారు భద్రత ప్రమాణాలు పాటించాలని ఎస్పీ హర్షవర్ధన రాజు సూచించారు. పోలీసులు తరచు విజిబుల్ పోలీస్ సింగ్ చేపడుతూ నేరాలను కట్టడి చేయాలని తెలిపారు.



# నూతన బస్సు సర్వీస్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కనిగిరి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** కనిగిరి నుంచి మార్కాపురం వయా పొదిలి మీదగా నూతన బస్సు సర్వీస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆర్టీసీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని బస్సు సర్వీస్ లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ వ్యవస్థ బలపడిందని అన్నారు. ప్రజలకు అందుబాటులో అదనంగా మరికొన్ని కొత్త బస్సులు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# కోట్లలో బరిగీసి.. పెద్ద బరికి 3 కోట్ల ఖర్చు..

**జిల్లాల్లో కోడి పందేలకు అంతా రెడీ**
**రూ.కోట్ల ఖర్చుతో వందల బరులు**
**అతిథుల రూమ్‌లకు రూ.30 లక్షలు**
**రకరకాల విందు భోజనాలకు 50 లక్షలు**
**మద్యానికి రూ.20-30 లక్షల వరకు**
**కత్తులకే రూ.5 లక్షల వరకు ఖర్చు**
**షామియానాలు, సెక్యూరిటీ, బౌన్సర్లు, లైట్లు, ఏసీలు, జనరేటర్లకూ లక్షల్లోనే**
**కోతాటకు వేలం.. అక్కడే గుండాట**
**బరిని బట్టి పోలీసులకు లక్షల్లో ముడుపులు**



సంక్రాంతి పండగ కోడి పందేలకు ఉమ్మడి గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో బరులు సిద్ధమయ్యాయి. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోనే ఈ ఏడాది వందలాది బరులు ఏర్పాటు చేశారు. ఒకప్పుడు ఓ గ్రామంలో కోడి పందెం బరి నిర్వహిస్తే అది చుట్టుపక్కల గ్రామాలకే పరిమితమయ్యేది. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. తమ బరికి మండలం, జిల్లా దాటి రాష్ట్రం, ఇతర రాష్ట్రాల ప్రజలూ రావాలని నిర్వాహకులు ఆశిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక బరులు ఏర్పాటు చేస్తున్నారు. అదే స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. బరి ఏర్పాటు, నిర్వహణ ఎంతో శ్రమ, ఖర్చుతో కూడుకున్నది. అధికార పార్టీ పెద్దలను ఒప్పించాలి. పోలీసులను ప్రసన్నం చేసుకోవాలి. ఊరిలో బరి ఎక్కడ నిర్వహించాలి? అతిథులకు రూమ్‌లు, వంట వాళ్లు, షామియానాలు, స్టేజీ ఏర్పాట్లు, సెక్యూరిటీ, బౌన్సర్లు, కత్తులు, మద్యం, కార్ పార్కింగ్‌లు వంటి సదుపాయాలు ఎలా కల్పించాలి? తదితర విషయాల్లో సంక్రాంతి పండగకు ఆర్నెల్లు ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. ఒక బరి నిర్వహించాలంటే పది లక్షల నుంచి నుంచి మూడు కోట్ల వరకు ఖర్చవుతుంది. ఇప్పుడు కోడి పందేలంటే కోట్లలో వ్యాపారం. ప్రధానంగా ప్రజాప్రతినిధులు నేరుగా కాకుండా తమ వారితో వీటిని నిర్వహిస్తుంటారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం చుట్టు పక్కల ప్రాంతాలలో ఈసారి కోడి పందేలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. భీమవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో కొన్ని బరులలో ఒక్కొక్క దానికి రూ.3 కోట్లపైనే ఖర్చు చేశారు. బరి కోసం స్థల సేకరణ, చదును, స్టేజీల నిర్వహణ, షామియానా, వాటర్ బాటిల్స్, మద్యం, భోజనాలు, రూమ్‌లు, కోళ్లకు షామియానాలు, కార్ పార్కింగ్, సెక్యూరిటీ సిబ్బంది, బౌన్సర్లు, విద్యుత్ సౌకర్యం, ఏసీలు, జనరేటర్లు, కత్తులు, పూలదండలు, కూలీలు, కత్తులు కట్టేవారు, కోళ్లతో పందేలు జరిపే వారికి జీతభత్యాలు వంటివి అనేక ఖర్చులు ఉంటాయి.

6 నెలల ముందే రూమ్‌లు బుకింగ్

కోడి పందేలకు వచ్చే అతిథుల కోసం ప్రత్యేకంగా రూమ్‌లను బుక్ చేస్తారు. ప్రస్తుతం భీమవరంలో రూమ్ ఒక్కోటి.. మూడు రోజులకు 30 వేల నుంచి లక్ష రూపాయల వరకు పలుకుతోంది. మూడు నుంచి ఆరు నెలల ముందుగానే అడ్వాన్స్ చెల్లించి రూమ్‌లను అతి?థుల కోసం రిజర్వు చేస్తారు. రూమ్‌ల కోసం రూ.30 లక్షలపైనే ఖర్చు చేస్తున్నారు.

సెక్యూరిటీ, బౌన్సర్లు

కోడి పందేల సందర్భంగా క్రమశిక్షణగా ఉండేందుకు సెక్యూరిటీ, బౌన్సర్లను ఏర్పాటు చేసుకుంటారు. స్టేజీలు, టెంట్ల నిర్వహణకు సూపర్‌వైజర్లు ఉంటారు. అతి?థులకోసం కొన్నిచోట్ల కర్పూరందండలు ఏర్పాటు చేస్తారు. అవి ఒక్కోటి రూ.10 వేలు పలుకుతుంది.

కోతాటకు వేలం

కోడి పందేల బరుల వద్ద జూదానికి పెద్దపీట వేస్తారు. కోతాట నిర్వహణకు వేలం నిర్వహిస్తారు. ఎక్కువగా చెల్లించిన వారికి నిర్వహించుకునే విధంగా అనుమతి ఇస్తారు. వారు కోతాటను నిర్వహిస్తూ కేబుల్ (కొంత నగదు) వసూలు చేసుకుంటారు. ఇది ప్రధాన ఆదాయ వనరు కావడంతో చాలా మంది పోటీ పడతారు. కోతాట ఆడేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది లక్షలాది రూపాయలతో వస్తారు. డెల్టా ప్రాంతంలో ఒక్క బరిలో కోతాట నిర్వహణకు రూ.1.20 కోట్లకు వేలంలో ధర పలికినట్లు సమాచారం.

25 ఎకరాలతో పార్కింగ్

కోడి పందేలకు ఎక్కువగా కార్లలో వస్తుంటారు. పార్కింగ్ సౌకర్యం ఉన్నచోటకే అత్యధికంగా అతిథులు వెళుతుంటారు. కాళ్ళ మండలంలో ఒక బరికి 25 ఎకరాలు పార్కింగ్ స్థలం కేటాయించారు.

పోలీసులకు మామూళ్లు

కోడి పందేల బరుల నిర్వహణకు అనధికారికంగా పోలీసుల అనుమతులు తప్పనిసరి. బరి స్థాయిని బట్టి నగదు, బైండోవర్‌కు వ్యక్తులను ఇవ్వవలసి ఉంటుంది. ప్రస్తుతం సాధారణ బరికి 3 రోజులకు గాను రూ.1.50 లక్షలు, పెద్ద బరులకు రూ.10లక్షలు ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. కత్తులతో పందేలు నిర్వహించినా, డింకీ పందేల(కత్తులు లేకుండా)ను నిర్వహించినా కేసులు కడుతున్నట్లు సమాచారం. కానిస్టేబుళ్లు, ఐడీ పార్టీ, విజిలెన్స్ ఇలా అనేక మంది బరులు వద్దకు వెళ్లి మరీ నగదు తెచ్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

మాకూ ఇవ్వండి

సంక్రాంతి పండగకు నిర్వహించే కోడి పందేలలో సంప్రదాయం కోసమని కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. కొందరు డబ్బులు పోగొట్టుకుంటుండగా, మరికొంతమంది జేబులు నింపుకొంటున్నారు. మరికొంతమంది గ్రామాల అభివృద్ధికి ఉపయోగిస్తున్నారు. కోడి పందేల ప్రారంభంలో గ్రామాల అభివృద్ధికి కేబుల్ వసూలు చేస్తున్నామని చెప్పి, నిర్వాహకులు చిల్లిగవ్వ ఇవ్వకుండా జేబులో వేసుకుంటున్నారు. కాగా తాడేపల్లిగూడెం మండలంలోని ఓ గ్రామంలో పందేలకు గాను గ్రామ పెద్దలు అనుమతిస్తూ ఊరికి మంచినీటి ట్యాంకర్‌ను కేబుల్ కింద వసూలు చేశారు.

పందెగాళ్లు.. ప్రధాన భూమిక

కోడి పందేల్లో పందెగాళ్లు ప్రధాన భూమిక పోషిస్తారు. ఫలానా వారు ఏ బరిలో ఉంటే అక్కడ పందేలు బాగా జరుగుతాయని నానుడి. దీంతో బరుల నిర్వాహకులు పందెగాళ్లను ఆకర్షిస్తారు. ఎక్కువ మంది నుంచి ఆహ్వానం, ఒత్తిడి పెరగడంతో పందెగాళ్లు కేబుల్‌లలో తమకూ కొంత వాటా ఇవ్వాలనే డిమాండ్ పెరిగింది. వాటాను బట్టి వారు ఆయా కేంద్రాలకు వెళుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

స్టేటస్‌ను బట్టి మద్యం బ్రాండ్లు

కోడి పందేలలో భాగంగా మద్యం కూడా ఉంటుంది. అతిథుల స్టేటస్‌ను బట్టి వారికి ఇష్టమైన బ్రాండ్ అందజేస్తారు. మూడు రోజులు మద్యం ఏరులై పారుతుంది. ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినచోట అందజేస్తారు. మద్యంలో మంచింగ్ కోసం రకరకాల వంటకాలు ఉంటాయి. మద్యం కోసం కొన్ని బరుల వద్ద రూ.20 లక్షల నుంచి 30 లక్షలు వరకు ఖర్చు చేస్తున్నారు.

కత్తులు.. ప్రత్యేకం

కోడి పందేలలో కీలకమైనది కత్తి. పందేల్లో జయాపజయాలను ఇదే నిర్ణయిస్తుంది. ఇందుకు ఉపయోగించే కత్తుల కోసం రూ.5 లక్షల వరకు వెచ్చిస్తారు. ఒక్కొక్క కత్తి రూ.600 అవుతుంది. ఒక్కో బరి వద్ద సుమారు 500 కత్తులు సిద్ధంగా ఉంచుతారు. కత్తులు వేసేవారు నాణ్యమైన వాటిని ఎంపిక చేస్తారు. కత్తులు వేసే వారికి అదనంగా కొంత మొత్తంతోపాటు భోజనాలు, ఇతర ఖర్చులు చెల్లిస్తారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి .పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం ధర్మవరం శ్రీ చిరుమామిళ్ల సుబ్రహ్మణ్య గురు స్వామి తిరుణాల లో అపశృతి చోటు చేసుకుంది.ఆదివారం ప్రకాశం జిల్లాకు చెందిన కుమ్మరపల్లి బ్రహ్మయ్య (వయసు 30 సంలు) గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.అర్ధరాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు అయిపోయిన పిదప నిద్రిస్తున్న బ్రహ్మయ్యను గుర్తు తెలియని వాహనం తొక్కుకుపోయినట్లు అనుమానిస్తున్నారు.

## రెరా అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనొద్దు: చైర్మన్ శివారెడ్డి




**జనవరి 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ రెరాలో ఇప్పటి వరకు నిర్మాణదారులు, డెవలపర్లు, కొనుగోలుదారులు వారి ప్రాజెక్టులను నమోదు చేసుకోకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని ఏపీ రెరా చైర్మన్ శివారెడ్డి కోరారు. సోమవారం సీఆర్‌డీఏ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన రెరా కమిటీ ఏర్పాటై నాలుగు నెలలైందని, ఈ సందర్భంగా, కొనుగోలుదారుల ప్రయోజనాలే లక్ష్యంగా ఉమ్మడి 13 జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రెరా అనుమతి లేని వెంచర్‌లో ప్లాట్లు, ఫ్లాట్‌లు కొని వినియోగదారులు నష్టపోవద్దని సూచించారు. 2019లో ప్రభుత్వం మారడం, కరోనా పరిణామాల వల్ల చాలా మంది నిర్మాణదారులు, డెవలపర్లు, కొనుగోలుదారులు రెరాలో వారి ప్రాజెక్టులను నమోదు చేసుకోలేదని తెలిపారు. అలాంటివారికి మార్చి 31 వరకు అవకాశం కల్పించామని తెలిపారు. అలాగే, ప్రాజెక్టు పురోగతి గురించి దాఖలు చేసి, క్వార్టర్లీ అప్డేట్స్ సకాలంలో దాఖలు చేయని వారికి కూడా 50 శాతం పెనాల్టీపై దాఖలు చేసే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. అథరిటీలో తమ ప్రాజెక్టులను నమోదు చేసుకోని వారు కనీసం ప్రకటనలు ఇవ్వడం గానీ, విక్రయించడంగానీ, అగ్రిమెంట్ చేసుకోవడం గానీ చేయకూడదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపైన ప్రాజెక్టు వ్యయంలో 10 శాతం పెనాల్టీ విధిస్తామని చైర్మన్ శివారెడ్డి హెచ్చరించారు. డాక్యుమెంటేషన్ అంతా రెరా వెబ్‌సైట్‌లో చేసుకోవచ్చన్నారు. ఈ నెల 28, 29 తేదీల్లో కడపలో అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు.

# స్కిల్‌లో కేసు నిల్ ఆ ఆరోపణల్లో వాస్తవాలు లేవు

విజయవాడ, జనవరి 12 2014-19 నడుమ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర యువతలో నైపుణ్యాన్ని పెంచి ఉపాధి అవకాశాలను కల్పించడానికి నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారు. ఇందుకోసం సీమెన్స్ కంపెనీతో ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. రూ.3,356 కోట్ల విలువైన ప్రాజెక్టులో సీమెన్స్ వాటా 90 శాతం, మిగతా పది శాతం ప్రభుత్వ వాటాగా పేర్కొన్నారు. 2019లో వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ కార్పొరేషన్ నిధులు దుర్వినియోగమయ్యాయని కేసు (క్రైం నంబరు 29/2021) నమోదు చేసింది. సీమెన్స్ 90 శాతం నిధులను ఈ ప్రాజెక్టులో వాటాగా పెడుతుందని పేర్కొన్నప్పటికీ అలా జరగలేదని.. మొత్తం ప్రభుత్వ నిధులనే వాటాగా చూపించారని తెలిపింది. సీమెన్స్ రాష్ట్రంలో ఎలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించకున్నా, దాని నుంచి నిధులు రాకపోయినా టీడీపీ ప్రభుత్వం ఆ సంస్థకు రూ.371 కోట్లు విడుదల చేసిందని, ఆ డబ్బులను చంద్రబాబు డొల్ల కంపెనీలకు మళ్లించారని సీఐడీ ఆరోపించింది.ఆయన సహా 37 మందిపై కేసు నమోదు చేసింది. అప్పటి కార్పొరేషన్ ఎండీ గంటా సుబ్బారావు, సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ ఇండియా లిమిటెడ్ ఎండీ సౌమ్యాద్రి శేఖర్ బోస్, డిజైన్‌టెక్ సిస్టమ్స్ ఎండీ వికాస్ వినాయక్ ఖన్వల్కర్, పీవీఎస్పీ ఐటీ స్కిల్స్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ప్రతినిధి ముకుల్ చంద్ర అగర్వాల్, అవకాశిక సంస్థ ప్రతినిధి శిరీష్ చంద్రకాంత్ షా, విపిన్ శర్మ, నీలం శర్మ, సీమెన్స్ సంస్థ మాజీ ఉద్యోగి జీవీఎస్ భాస్కర్ తదితరులపై ముందుగా కేసు పెట్టారు. తర్వాత చంద్రబాబును 37వ నిందితుడిగా చేర్చారు. ఈ కేసులో చంద్రబాబుకు ఎలాంటి సంబంధం లేకపోయినా.. అవినీతి జరిగిందనడానికి




ఎలాంటి ఆధారమూ లేకున్నా.. ప్రజాగళం యాత్రలో ఆయన నంద్యాలలో ఉన్నప్పుడు 2023 సెప్టెంబరు 9న సీఐడీ అధికారులు అరెస్టు చేసి రాత్రికి రాత్రి వాహనంలో విజయవాడ తీసుకొచ్చారు. ఏసీబీ కోర్టు రిమాండ్ విధించడంతో ఆయన 53 రోజులపాటు.. 2023 అక్టోబరు 31 వరకు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉండాల్సి వచ్చింది. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో దర్యాప్తు పూర్తయిందని సీఐడీ అధికారులు ఇటీవల ఏసీబీ కోర్టుకు నివేదిక సమర్పించారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న కోర్టు చంద్రబాబుతోపాటు మొత్తం 37 మంది నిందితులకు ఆరోపణల నుంచి విముక్తి కల్పించింది. అయితే ఈ కేసులో తీర్పును వెలువరించే ముందు తన వాదనలను వినాలని అజయ్‌రెడ్డి అనే వ్యక్తి కొద్దిరోజుల క్రితం పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో తానూ ఫిర్యాదుదారునేనని పేర్కొన్నారు. దీనిపై కోర్టు సోమవారం విచారణ జరిపింది. ప్రాసిక్యూషన్ తరఫున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధరరావు, సీఐడీ తరఫున న్యాయవాదులు ఉన్నం అఖిల్ చౌదరి, కొమర చక్రపాణి.. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది వినోద్ దేశ్‌పాండే వాదనలు వినిపించారు. అన్ని పక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు అజయ్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసింది.రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన కేసు స్కిల్ డెవలప్‌మెంట్ కేసు. అప్పటికి మూడు సార్లు సీఎంగా చేసినచంద్రబాబు అరెస్టుకు కారణమైన ఈ కేసు 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘనవిజయానికి.. వైసీపీ ఘోరపరాజయానికి ప్రధాన కారణంగా నిలిచింది. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయన అరెస్టయిన మొదటి కేసు ఇదే. ఇందులో ఆయనకు ఎలాంటి సంబంధం లేకపోయినా.. ఒక్క రూపాయ్యైనా అవినీతి జరిగినట్లు ఆధారాలు లేకపోయినా.. ఆయనపై కక్షతో నాటి జగన్ ప్రభుత్వం అప్పటికి ఎన్నికలు ఏడాది కూడా లేని సమయంలో.. అక్రమంగా స్కిల్ కేసును బనాయించి జైల్లో పెట్టడంపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. టీడీపీ కార్యకర్తలు, ఆయన అభిమానులు దేశవిదేశాల్లో ఆందోళనలు చేపట్టారు. 53 రోజులు ఆయన జైల్లో ఉన్న కాలంలో రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు సంభవించాయి. గతంలో ఎప్పుడూ బయటకు రాని ఆయన సతీమణి భువనేశ్వరి 'నిజం గెలవాలి' పేరుతో జనంలోకి వచ్చారు. అప్పటి వరకు కలిసి నడవాలా వద్దా అన్న సందిగ్ధంలో ఉన్న జనసేనాని పవన్ కల్యాణ్.. జైల్లో చంద్రబాబును పరామర్శించి వచ్చాక అక్కడికక్కడే టీడీపీతో కలిసే ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు. ఆ తర్వాత బీజేపీ కూడా కలిసిరావడంతో మూడు పార్టీలూ కూటమిగా ఎన్నికల్లో పోటీ చేయడం..

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.